# ఇందిరా క్రాంతి పథకము (వెలుగు)

**జిల్లాలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఇందిరా క్రాంతి పథం ప్రాజెక్ట్ 47 మండలాలలో అమలు చేయడం జరుగుతుంది. పేదలను సంఘటితపరచి, సంఘాలుగా ఏర్పరిచి వారి నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించడానికి వారికి స్థిరమైన జీవనోపాధి వనరులను కల్పించడానికి తోడ్పడుతుంది.**

వార్షిక కార్యాచరణ ప్రణాళిక : మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆయా మండల సమాఖ్యలు నిరుపేద మహిళలకు జీవనోపాధులు కల్పించుటకు అవసరమైన కార్యక్రమాలను ఎంచుకొని తమంతట తామే మంజూరీ చేసుకునే విధంగా తయారవడం కోసం ఈ సంవత్సరానికి శిక్షణలకు గాను రూ။ 403.51 లక్షలు మరియు సామాజిక పెట్టుబడి నిధి రూ။ 2088.11 లక్షలు లక్ష్యంగా నిర్ణయించి ఇప్పటి వరకు రూ. 201.60 లక్షలు వారి యొక్క వ్యవస్థాగత మానవ వనరుల సామర్థ్యం పెంపుదల గురించి మరియు సామాజిక పెట్టుబడి నిధి రూ။ 1163.23 లక్షలను వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను గానూ, 47 ప్రాజెక్టు మండల సమాఖ్యలకు విడుదల చేయడం జరిగింది.

భూమి కొనుగోలు : 2005-06 సం॥లో రూ. 200.00 లక్షలను భూమి కొనుగోలు కార్యక్రమమునకు కేటాయించడం జరిగింది. ఇప్పటి వరకు 117.445 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 248 నిరుపేద షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను రూ. 117.85 లక్షలను విడుదల చేయడం జరిగింది. పంపిణీ చేసిన బూమి, ఖరీఫ్ కాలంలో 45.25 ఎకరాలను సాగుచేసి ఫల సాయం పొందినారు. మిగతా భూమి రబీ కాలంలో సాగు చేయుటకు ప్రయత్నాలు ప్రారంభించడబడినవి.

యూకలిప్టస్ మొక్కల పెంపకం : పడావు భూములలో సమభావన సంఘాలకు బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ సహకారంతో 2003-04, 2004-05 సంవత్సరం వరకు రూ. 73.35 లక్షలతో 931 ఎకరాలలో యూకలిప్టస్ మొక్కల పెంపకం చేపట్టి 589 మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరములో రూ. 38.89 లక్షలతో 2,160 ఎకరాలలో ఇట్టి మొక్కల పెంపకం చేపట్టి 1,255 మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది.

సెక్స్ వర్కర్ల పునరావాసం : యాదగిరిగుట్ట మండలంలో 50 మంది సెక్స్ వర్కర్లకు పునరావాసం కల్పించడం కొరకు కుట్టు శిక్షణ, అగర్‌బత్తీల, విస్తరాకుల మరియు వెదురు బుట్టల తయారీపై శిక్షణ ఇప్పించడం జరిగింది. తద్వారా వారి జీవనశైలిని మార్చుకొని ఉపాధి పొందుటకు రూ. 3.30 లక్షలను విడుదల చేయడం జరిగింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**సహజ సస్య సంరక్షణ కార్యక్రమము :** పైలట్ ప్రాజెక్టు క్రింద 5 మండలాలలోని 30 గ్రామాలలో 1800 ఎకరాలలో సహజ సస్య రక్షణ క్రిమి సంహారక చర్యల ద్వారా ఔషధాలు లేని వ్యవసాయాన్ని చేపట్టడం కోసం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంలో 900 మంది లబ్ధిదారుల లబ్ధికొరకు రూ. 25.08 లక్షలను మరియు అదే విధంగా ఈ సంవత్సరములో రూ. 15.52 లక్షలను ఆయా మండల సమాఖ్యలకు విడుదల చేయడం జరిగింది. రెండు రోజుల పాటు తేది. 6-12-2005 నుండి 7-12-2005 వరకు రీజనల్ వర్క్‌షాప్ నల్లగొండలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 2006-07 సంవత్సరములో 25 మండలాలలో 27500 ఎకరాలలో చేపట్టాలని నిర్ణయించి చర్యలు చేపట్టబడుచున్నవి.

**కందుల కొనుగోలు :**

- ☛ కందుల కొనుగోలు కార్యక్రమమును ఫిబ్రవరి 6, 2006 నాడు 24 మండలాల 59 గ్రామాలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు గాను సామాజిక పెట్టుబడి నిధి క్రింద రూ॥లు 189.21 లక్షలను 24 మండల సమాఖ్యలకు విడుదల చేయడం జరిగింది.
- ☛ ఇప్పటి వరకు 10852 క్వింటాళ్ళ కందులను ఆయా సంఘబంధాలు కొనుగోలు చేయడం జరిగింది. దీని ద్వారా క్వింటాకు రూ॥లు 100/- నుండి 200/- మేర లాభం చేకూరుతుంది.
- ☛ కుంకుడు, కానుగ, చింతపండు మరియు వేపకాయలు కొనుగోలు చేయాలని కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని అమలుకై చర్యలు చేపట్టబడుచున్నవి.

**ఆహార భద్రత కార్యక్రమము :**

ఆహార భద్ర కార్యక్రమము ద్వారా 2735 కుటుంబాలకు 11 గ్రామాలలో బియ్యం, నూనె, పప్పు, మిర్చి, కోళ్ళ పెంపకమునకు గానూ రూ॥లు 7.49 లక్షలు వెచ్చించడం జరిగింది. రూ॥లు 7.51 లక్షలు 10 మండలాలలో ఈ కార్యక్రమము కొరకు మంజూరీ చేసి అన్ని మండలాలలో చేపట్టుటకు చర్యలు చేపట్టబడుచున్నవి.

**వికలాంగుల సాధికారత :**

- ☛ రూ॥ 131.25 లక్షలతో వికలాంగుల జీవనోపాధుల పెంపుదల మరియు అభివృద్ధి కార్యక్రమము రూ॥ 11.00 లక్షలతో పోషణ మరియు ఆరోగ్యం కార్యక్రమాలను చేపట్టుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. ఇంతవరకు 351 మందికి రూ॥ 16.94 లక్షలు పంపిణీ చేయడం జరిగింది. మరియు 351 వికలాంగ సంఘాలకు సామాజిక పెట్టుబడి నిధి క్రింద రూ॥ 43.06 లక్షలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.
- ☛ జిల్లాలో అధిక ఫ్లోరైట్ ప్రభావితం గల నారాయణపూర్, మర్రిగూడ మండలాలలోని మారుమూల వెనుకబడిన 8 గ్రామాలలో 1000 డీ-ఫ్లోరిడేషన్ వాటర్ ఫిల్టర్లను రూ॥ 15.00 లక్షల వ్యయముతో పంపిణీ చేయడం జరిగింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

### వికలాంగుల బహుళ ప్రయోజక శిబిరాలు :

వికలాంగులకు ప్రభుత్వం కల్పించు వివిధ సదుపాయాలను మండల స్థాయిలో ఒకే చోట ఇప్పించాలనే జిల్లా యంత్రాంగం ధృడ సంకల్పంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఇందిరా క్రాంతి పథం నిర్వహణలో వికలాంగుల సంక్షేమ విభాగం, వైద్య మరియు ఆరోగ్య శాఖ, రోడ్డు రవాణా శాఖ, రైల్వే శాఖ, ఉపాధి కల్పన శాఖ, మండల రెవిన్యూ శాఖల అనుబంధంతో నల్లగొండ జిల్లాలోని అన్ని మండలాలలో వికలాంగులకు ప్రత్యేక శిబిరములు జనవరి, 21 నుండి మార్చి 25వ తేది వరకు ప్రతి శనివారం రోజున నిర్వహించడం జరిగింది. వికలాంగులకు అందచేయుచున్న అన్ని ప్రభుత్వ సదుపాయాలను మండలంలో నివసిస్తున్న వికలాంగులందరికి అందచేయడం జరిగింది.

ఈ శిబిరంలో మెడికల్ బోర్డు నుండి 9214 వైద్య ధృవీకరణ పత్రాలు, 6545 బస్ మరియు 4017 రైల్వే పాసులు, 470 ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ కార్డులు, 60 కులం, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, 945 వికలాంగులకు అవసరమైన ఉపకరణాలు, సాధనాలు జారీ చేయడం జరిగింది. అదే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు కావలసిన శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరిగింది.

### వికలాంగులకు కృత్రిమ అవయవాల శిబిరం :

నవంబర్ 19, నుండి డిసెంబర్ 10 వరకు స్క్రీనింగ్ మరియు ఫిట్‌మెంట్ శిబిరాన్ని జిల్లాలోని 36 మండలాలలోని పోలియోతో బాధపడుచున్న వికలాంగులకు శస్త్ర చికిత్సల శిబిరం నిమ్స్, నాట్కో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 1,533 మంది వికలాంగులకు పరీక్షలు నిర్వహించి 570 మందికి ఎఫ్.ఆర్.ఓ. క్యాలిపర్స్ ఫిట్‌మెంట్, 258 మందికి వివిధ రకాలైన శస్త్ర చికిత్సల నిమిత్తం ఎంపిక చేయడం జరిగింది. వికలాంగులకు అవసరమైన క్యాలిపర్స్, షూరేస్, క్లచ్చేస్, హ్యాండ్ స్టిక్స్, వాకర్స్ పంపిణీ చేయడం జరిగింది.

తేది 10-1-2006 నాడు గౌరవనీయ భారతరత్న పద్మశ్రీ డా॥ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ గారు నల్లగొండ పట్టణానికి విచ్చేసి శిబిరంలో పాల్గొన్న వికలాంగులతో ముచ్చటించి వారికి అవసరమైన 570 ఎఫ్.ఆర్.ఓ. క్యాలిపర్స్ వారి స్వీయ హస్తాలతో వికలాంగులకు పంపిణీ చేసి వారి ఆనందంలో పాలు పంచుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 600 మంది వికలాంగులకు అవసరమైన కాలిపర్స్‌ను పంపిణీ చేయడం జరిగింది.

### కుటుంబ సలహాల కేంద్రం :

జిల్లాలోని మునుగోడు, నకిరేకల్, చివ్వెంల మండలాలలో కుటుంబ సలహాల కేంద్రాలు ఏర్పాటు చేయడం గురించి రూ. 1.08 లక్షలను మండల సమాఖ్యలకు విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా మహిళలు కుటుంబపరంగా ఎదుర్కొనే ఇబ్బందులను, సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారమయ్యేట్లు చూడడం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

### ఉపాధి బాట కార్యక్రమము:

☛ వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుద్యోగ, నిరుపేద యువతీ యువకులకు జీవనోపాధులను పెంపొందించుటకు, చెడుదారులు అలవడకుండా వారి జీవనోపాధులను పెంపొందించుట కొరకు ఈ కార్యక్రమము ప్రారంభించి, నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో శిక్షణను ఇచ్చి యువత తమంతట తాము ఉపాధిని కల్పించుట ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యము.

☛ ఉపాధి బాట కార్యక్రమము ద్వారా వివిధ రంగాలలో డా॥ రెడ్డీస్ ఫౌండేషన్ మరియు పోలీస్ శాఖ సమన్వయంతో వెనకబడిన మండలాలకు చెందిన 166 మంది యువతీ, యువకులకు నర్సింగ్ అసిస్టెంట్, ఆటోమోబైల్, కస్టమర్ రిలేషన్ సేల్స్, మల్టీ స్కిల్డ్ వర్కర్, ఎలక్ట్రీషియన్, మోటార్ వైండింగ్, కంప్యూటర్, ఆటోమోబైల్ మరియు డ్రిప్ ఇరిగేషన్ నందు శిక్షణ ఇచ్చి వారందరికి ఉపాధి చూపించడం జరిగింది. మరియు మూడవ బ్యాచ్ ద్వారా 29, డిసెంబర్ నుండి 225 మంది ఉపాధి కొరకు శిక్షణ పొందుచునాన్రు. వీరికి శిక్షణ తరువాత వీరందరికి ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు చర్యలు చేపట్టబడినవి. మరియు భవన నిర్మాణ పని శిక్షణ కొరకు గుర్తించిన విద్యార్థులు 216, 25 మంది విద్యార్థులకు సెక్యూరిటీ గార్డ్ నందు శిక్షణ పొందినారు, వారిలో 20 మంది ఉపాధి కల్పించడం జరిగింది. మరియు 113 మంది టెక్స్టైల్ నందు శిక్షణ పొందుచున్నారు.

☛ భువనగిరి డివిజన్, తుంగతుర్తి నియోజకవర్గంలో ఈ నెలలో రోడ్‌షో లను నిర్వహించడం జరిగింది. ఈ రోడ్ షోలో 249 మంది నిరుద్యోగ యువతను సెక్యూరిటీ గార్డ్ శిక్షణకు, 168 మందిని భవన నిర్మాణ పనికి (ప్లంబర్, పెయింటర్, డెకొరేటర్, మాసినరీ) ఎన్నుకొని మరియు 1731 మందిని వివిధ రంగాలలో శిక్షణ కొరకు నమోదు చేసుకొనడం జరిగింది.

### యువ వికాసం :

యువ వికాసం కార్యక్రమము ద్వారా గుర్తించిన గ్రామీణ యువతీ, యువకులకు స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాసంలందు శిక్షణ ఇవ్వబడుచున్నది. ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతీ, యువకులకు మధ్య పెరుగుతున్న అగాధాన్ని తగ్గించడం, ఇప్పటి వరకు వివిధ మండలాలలో 425 మంది శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్‌లను పొందడం జరిగింది. ఈ కార్యక్రమమును ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అనుసంధానం చేసి శిక్షణార్థులకు విశ్వ విద్యాలయ సర్టిఫికెట్‌లను అందచేసేందుకు ప్రయత్నాలు జరుగుచున్నవి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com